ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 250 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 16 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు

## బ్యాంక్ ఖాతాల్లో జమ: ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం): భూమిలేని నిరుపేద కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. పేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీని ఈనెల 28 నుంచి కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేద కూలీలకు మొదటి విడతగా రూ.6 వేలు : దేశ స్వాతంత్ర్యం కోసం ఏర్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజు డిసెంబరు 28న నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు 6వేల రూపాయలు ఇస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. వచ్చే సంక్రాంతి నుంచి అన్నదాతలకు రైతు భరోసా డబ్బులు అందజేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతన్నల కోసం నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 10 ఏళ్ల అధికారంలో ఉండి బీఆర్ఎస్ రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు భ్రమలు కలిగించి ప్రజలను మోసం చేయడమే బీఆర్ఎస్ నాయకులకు తెలుసని భట్టి విక్రమార్క విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల విస్తరణకోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో ఎయిర్‌పోర్టుల ఏర్పాటు చేయనుందని వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి తలమానికంగా మూసీని అభివృద్ధి చేయడానికి మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్ : అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్ ఏర్పాటు చేస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఔటర్ రింగ్‌రోడ్, రీజినల్ రింగ్‌రోడ్ మధ్య ..మిగతా 2లో





## తబలా వాయిద్య కారుడు జకీర్ హుస్సేన్ కన్నుమూత

న్యూఢిల్లీ, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం): తబలా వాయిద్య కారుడు జకీర్ హుస్సేన్ (73) ఆదివారం కన్నుమూశారు. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో లో గల ఓ దవాఖాన ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ)లో గుండె సంబంధ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించారు. బీపీతో జకీర్ హుస్సేన్ బాధ పడుతున్నారని ఆయన మేనేజర్ తెలిపారు. ప్రముఖ తబలా వాయిద్యా కారుడు ఉస్తాద్ అల్లా రఖా పెద్ద కుమారుడే జకీర్ హుస్సేన్. తబలా వాయిద్యంలో తండ్రి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లిన జకీర్ హుస్సేన్.. దానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకు వచ్చారు. వారం రోజులుగా జకీర్ హుస్సేన్ గుండె సంబంధ ఆరోగ్య సమస్యలతో శాన్ ఫ్రాన్సిస్కో లోని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పలు ప్రతిష్ఠాత్మక అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. 1988లోనే పద్మ శ్రీ, 2002లో పద్మ భూషణ్, 2023లో పద్మ విభూషణ్ అవార్డులను గెలుచుకున్నారు. సంగీత నాటక్ అకాడమీ అవార్డుతోపాటు రెండు సార్లు ప్రతిష్ఠాత్మక గ్రామీ అవార్డును సొంతం చేసుకున్నారు. 1951 మార్చి తొమ్మిదో తేదీన మహారాష్ట్రలోని ముంబైలో జకీర్ హుస్సేన్ జన్మించారు. కథక్ నృత్యకారణి, తన మేనేజర్ అంటోనియా మిన్నెకొలాను పెండ్లి చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు కూతుళ్లు- అనిషా ఖురేషి, ఇసాబెల్లా ఖురేషీ ఉన్నారు. యూసీఎల్ఏలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అనిషా ఒక సినిమా నిర్మాతగా ఉన్నారు. మాన్ హట్టన్ లోని ఇసాబెల్లా నృత్యవిద్యనభ్యసించారు.




## మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ

### 39 మందితో ప్రమాణస్వీకారం
### బీజేపీ -19 . షిండే శివసేన-11, ఎన్‌సీపీ నుంచి 9

ముంబై, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం): మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ సారథ్యంలోని 'మహాయుతి' ప్రభుత్వంలో కొత్తగా 37 మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బీజేపీ నుంచి 19 మంది, 11 మంది షిండే శివసేన నుంచి, ఏడుగురిని ఎన్‌సీపీ నుంచి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాగపూర్‌లోని రాజ్‌భవన్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణ కొత్త మంత్రు లతో ప్రమాణం చేయుంచారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్, ఉపముఖ్యమంత్రులుగా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే ప్రమాణం చేసిన విషయం విదితమే. అనంతరం తొలిసారి ఆదివారం మంత్రివర్గ విస్తరణ జరిగింది. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, ..మిగతా 2లో

## అయ్యప్ప భక్తుల బస్సును ఢీకొట్టిన కారు

### నవ దంపతులు సహా నలుగురు మృతి



తిరువనంతపురం, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం): కేరళలో తీవ్ర విషాదం నెలకొంది. పెళ్లయిన 15 రోజులకే రోడ్డు ప్రమాదంలో నవ వధూవరులు దుర్మరణం చెందారు. శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప భక్తుల బస్సును కారు ఢీకొట్టడంతో నవ దంపతులు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. కేరళలోని పథానంతిట్టకు చెందిన అను, నిఖిల్‌కు 15 రోజుల కిందట వివాహమైంది. పెళ్లి తర్వాత హనీమూన్‌కు మలేసియాకు వెళ్లి ఇవాళ తిరిగి కేరళకు వచ్చారు. ఈ క్రమంలో తిరువనంతపురంలో కొత్త దంపతులను రిసీవ్ చేసుకోవడానికి నిఖిల్ తండ్రి మథాయ్ ఈపన్, అను తండ్రి జార్జ్ బిజులు వెళ్లారు. వారంతా కారులో బయల్దేరి సొంతూరికి వెళ్తుండగా ఆదివారం ఉదయం 4.05 గంటల ప్రాంతంలో పనలూరు-మువట్టుపుజ రహదారిపై పథానంతిట్ట జిల్లా మురింజకల్ వద్ద ప్రమాదం జరిగింది. తెలంగాణకు చెందిన అయ్యప్ప భక్తులు వెళ్తున్న బస్సును కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో నిఖిల్, జార్జ్ బిజు, ఈపన్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అను మృతి చెందింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సహా పలువురు అయ్యప్ప భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జవ్వడంతో హైడ్రాలిక్ సాయంతో మృతదేహాలను బయటకు తీశారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు

### ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యేలకు సంతాపం తెలపనున్న శాసన సభ
### పలు బిల్లులపై ప్రతిపాదన
### పర్యటక విధానంపై స్వల్పకాలిక చర్చ



హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర శాసన సభ సమావేశాలు రెండో రోజు నేటి (సోమవారం) నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ఇటీవల మృతి చెందిన ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలకు శాసనసభ సంతాపాన్ని తెలపనున్నారు. కరీంనగర్ జిల్లా పూర్వ మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య, మెదక్ జిల్లా పూర్వ దొమ్మాట మాజీ ఎమ్మెల్యే డి.రామచంద్రారెడ్డిలకు శాసన సభ సంతాపం తెలపనుంది. దీంతో పాటు రాష్ట్రంలో వ్యాయమ విద్యను బలోపేతం చేసేందుకు అలాగే క్రీడాకారులకి ప్రపంచస్థాయిలో ప్రతిభ కనపరిచి రాష్ట్రానికి పేరు తెచ్చేందుకు క్రీడా పాలసీ, క్రీడా యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టేందుకు, తెలంగాణ విశ్వవిద్యాలయ సవరణ బిల్లు ప్రవేశపెట్టేందుకు అనుమతి కోసం ప్రతిపాదించనున్నారు. అనంతరం రాష్ట్రంలో పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ ఉంటుందని శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ మాజీ సభ్యులు ఎస్ ఇంద్రాసేనారెడ్డి మృతి పట్ల మండలిలో సంతాపం తెలపనున్నారు. అనంతరం అనంతరం రాష్ట్రంలో పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ ఉంటుందని శాసనసభ కార్యదర్శి తెలిపారు.



## కేసీఆర్‌కు మహేశ్ కుమార్ గౌడ్ కీలక లేఖ

### ఏడాది కాలంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలతో లేఖ
### రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిందెవరు? అంటూ ప్రశ్నల వర్షం

హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు నిరంతరం బురద జల్లుతూ ప్రజలను తప్పుదారి పట్టించడం మానుకోవాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. ఆరు పేజీల బహిరంగ లేఖలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పోరాటం చేసిందెవరు? దాని ఫలితం అనుభవించిందెవరు? మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని ఇస్తే అప్పుల పాలు చేసిందెవరు? అంటూ సవాలక్ష ప్రశ్నలతో బహిరంగ లేఖను పంపారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ..మిగతా 2లో

## అసమర్థ రేవంత్ పాలనలో తెలంగాణ తిరోగమనం: కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం): పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో తెలంగాణ అద్భుతంగా పురోగమించిందని.. అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి కలగలసిన రేవంత్ రెడ్డి పాలనలో నేడు అన్ని రంగాల్లో తిరోగమిస్తోంనది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ అని.. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాక ఇతర భారీ వాహనాల అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు వృద్ధిని చూపిస్తాయన్నారు. కానీ, తెలంగాణలో రిజిస్ట్రేషన్లు తగ్గి, ఆదాయం తిరోగమనంలో ఉందన్నారు. మన పొరుగున ఉన్న అయిదు రాష్ట్రాలు ఈ ఏడాది రవాణా శాఖ ఆదాయంలో 8 నుంచి 32శాతం వృద్ధిని నమోదు చేస్తే.. తెలంగాణ ఒక్కటే గత ఏడాది కంటే తక్కువ వృద్ధిని నమోదు చేయడం రాష్ట్రంలోని విఫల ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. పాలన గాలికొదిలేసి కక్షసాధింపు చర్యలకే పూర్తి సమయం కేటాయిస్తే ఫలితాలు ఇలా కాక మరెలా ఉంటాయి? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సర్కారు తీరుపై ఆయన మండిపడ్డారు.



ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక



కొత్తకోట చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జిఎం ఆర్

## ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం:ఎమ్మెల్యే జీఎంఆర్

కొత్తకోట, డిసెంబర్ 15(ప్రభాత ఉదయం): ఏసుక్రీస్తు ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని యం. బి.సీయోనుచర్చి లో మినీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే జీ ఎం ఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మినీ క్రిస్మస్ కేకును చర్చి కమిటీ తో కలిసి కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు, ప్రపంచ మానవాళికి దేవుడని ఆయన బోధనలు, ప్రజల కోసం చేసిన త్యాగాలు, వెలకట్టలేనివని నీ నా పాపముల కొరకు సిలువపై మరణించి తిరిగి లేచాడని చెప్పారు. రాబోయే క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవులందరూ పిల్లపాపలతో సుఖ సంతోషాలతో పాల్గొని ఆ దేవుని దీవెనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సి.డి.సి. చైర్మన్ గొల్ల బాబు, పాస్టర్ మేన్నో సైమన్,యం.బి.చర్చి చైర్మన్ కే.కృపయ్య, సెక్రెటరీ బి.నిక్సన్,జయరాజ్, శ్యాంసుందర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్మన్ సుకేషిని విశ్వేశ్వర్, కౌన్సిలర్ పద్మ అయ్యన్న, బాల నారాయణ, చెన్నకేశవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులుమిషేక్,గాడిల ప్రశాంత్, ఎన్ ఆనందం,బోయేజ్,కృష్ణారెడ్డి,సురేష్,ప్రియదర్శనం, సుభాష్, మేస్త్రి శ్రీనివాసులు, బీచుపల్లి యాదవ్, ప్రేమదానం,జెకె.రాజు,సుజ్ఞానం, మేస్త్రి బాబు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు

మొదటి పేజీ తరువాయి...

ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు అందించబోతున్నామన్నారు. రాష్ట్ర అప్పులపై బీఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆసుపత్రులు, ఉద్యోగుల జీపీఎఫ్, మధ్యాహ్న భోజనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర బకాయిలు రూ.40,154 కోట్లు. పదేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,11,911 కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం మోపిందని భట్టి విక్రమార్క ఆక్షేపించారు. ప్రజాప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోంది : రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు 2014 నాటికి ఏడాదికి చెల్లించాల్సిన అప్పు 6,400 కోట్ల రూపాయలు ఉండగా, పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ఏడాదికి రూ.66,782 కోట్లు చెల్లించే దుస్థితికి బీఆర్ఎస్ తీసుకెళ్లిందని భట్టి విక్రమార్క విమర్శించారు. సన్నాలపై క్వింటాకు ఇస్తున్న రూ.500 బోనస్ ద్వారా ప్రతి ఏకరానికి రూ.10వేల నుంచి 15వేల వరకు అదనంగా రైతులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోందన్నారు. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి రైతులకు నేరుగా 50,953 కోట్ల రూపాయలు ఖర్చుచేసిందని భట్టి విక్రమార్క తెలిపారు.

## మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ


మొదటి పేజీ తరువాయి...

రాధాకృష్ణ విఖే పాటిల్, ఆశిష్ షెలార్, చంద్రకాంత్ పాటిల్, గిరీష్ మహాజన్, గణేష్ నాయక్, మంగళ్ ప్రతాప్ లోథా, జయకుమార్ రావల్, పంకజ ముండే, అతుల్ సావే మంత్రులుగా ప్రమాణస్వీకారం నుంచి. కాగా, షిండే శివసేన నుంచి దాదా భుసే, శంభురాజ్ దేశాయ్, సంజయ్ రాథోడ్, గులాబ్‌రావు పాటిల్, ఉదయ్ సామంత్ ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఉన్నారు. అజిత్ పవార్ ఎన్‌సీపీ నుంచి మాణిక్రావు కోకటే, దత్తాత్రేయ్ విఠోభా భర్నే, హసన్ ముష్రిఫ్, అదితి సునీల్ టట్కరే, ధనంజయ్ ముండే ప్రమాణస్వీకారం చేశారు. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మహాయుతి కూటమి 230 స్థానాలను కైవసం చేసుకుని మరోసారి అధికార పగ్గాలు చేపట్టింది. కేబినెట్ విస్తరణలో భాగంగా 37 మందికి చోటు కల్పించగా. మహా క్యాబినెట్‌లో గరిష్ఠంగా 43 మందిని తీసుకునే అవకాశం ఉంటుంది. త్వరలో మిగిలిన వారిని కూడా తీసుకోనున్నారు.

## బాలుడి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా కృషి చేస్తాం

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

### భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కుకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి,డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం): కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ పురం బస్తీలో నివాసం ఉంటున్న ముజామిల్ వారి పెద్ద కుమారుడు సమీపంలో ఉన్న స్మశాన వాటికలో అన్నదమ్ములు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు నాలాలో పడి కొట్టుకపోయి ముజామిల్ కుమారుడు మృతి చెందారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఆదివారం వారి నివాసంలో కలిసి పరామర్శించారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో రమేష్ స్థానిక నాయకులతో కలిసి మృతుడి తల్లిదండ్రులను కలిసి ఓదార్చారు. సంఘటనతో జరిగిన నష్టం పూడ్చలేనిదన్నారు. బాలుడు మృతి చెందడం ఘటన బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడారు. బాదిత కుటుంబానికి తగు నష్టపరిహారం వచ్చేలా చూస్తానని రమేష్ తెలిపారు.



దత్తాత్రేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## నెల్విడిలో శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



కొత్తకోట, డిసెంబర్ 15(ప్రభాత ఉదయం) శ్రీ దత్తాత్రేయ స్వామి జన్మదినం సందర్భంగా శ్రీ. దత్తాత్రేయ దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నెల్విడి గ్రామంలో మార్కెట్ డైరెక్టర్ విజయ్ బంధువుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే జియంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరు సత్యం, ధర్మం మంచి అలవాట్లు కలిగి జీవించాలి: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



రాజేంద్రనగర్‌లోని సత్సంగ్ విహార్‌లో భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



సమావేశంలో పాల్గొన్న భక్తులు



సత్సంగ్ ప్రార్థన గీతాన్ని ఆలపిస్తున్న భక్తులు

బుద్వేల్, డిసెంబరు15(ప్రభాత ఉదయం): సత్యం, ధర్మం, మంచి అలవాట్లు కలిగి జీవించడమే సత్సంగ్ అని, ఠాకూర్ అనుకూల్ చంద్ర స్థాపించిన సత్సంగ్ విహార్ లో ఇదే అంశాన్ని బోధిస్తు ఆచరించడం సంతోషకరమైన విషయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. యుగ పురుషోత్తమ్ పరమ్ ప్రేమామయ శ్రీ ఠాకూర్ అనుకూల్ చంద్ర 137వ జయం తోత్సవాలు, హైదరబాద్ సత్సంగ్ విహార్ 14వ వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం రాజేంద్రనగర్ లోని హైదరాబాద్ సత్సంగ్ విహార్ లో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ ఠాకూర్ అనుకూల్ చంద్ర మహారాజ్ ను దర్శించుకున్నారు. ఆనంతరం సత్సంగ్ విహార్ అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంచిని ఆచరించాలంటే గురువు సారధ్యంలో నేర్చుకోవాల్సి ఉంటుందని, అది సత్సంగ్ విహార్ లలో సాధ్యమౌతుందన్నారు. ప్రధానమంత్రి నరేం ద్రమోడీ చెబుతున్న వికసిత్ భారత్ అంటే దేశం ఆర్థికంగా బాగుండటం, ప్రజలు కావాల్సినంత డబ్బు కలిగి ఉండటం కాదని, సంస్కృతి సంప్రదాయాలు, దేశ చరిత్ర, సత్యం, దర్మంతో ప్రతి రాష్ట్రం, దేశం విలసిల్లినప్పుడే వికసిత్ భారత్ సాద్యమని ఆయన ఉద్దేశ్యమన్నారు. స్వామీ వివేకానంద లాంటి యుగపురుషులు వికసిత్ భారత్ సాధన దిశగా పనిచేశారన్నారు. ప్రజల జీవన విధానం, నాగరికత బాగుండాలని గుర్తు చేశారు. భారత్ లో పుట్టిన గురువులు, మేదావులు ప్రజలందరు కలసి మెలసి జీవించాలని కోరుకున్నారని, అదే నేడు ప్రధాని నరేం ద్రమోడీ సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అని అంటున్నారని గుర్తు చేశారు. ప్రాశ్చాత్స నాగరికత కు అలవాటు పడవద్దన్నారు. గురువు బోధించిన మార్గంలో సత్యం తో జీవిస్తే గురువు ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. మంచి అలవాట్లు మనిషిని ఉన్నతునిగా చేస్తాయన్నారు. మన చరిత్ర, మన భవిష్యత్ పై ఆధారపడి ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు కలసి మెలసి జీవించాలన్నారు. ఠాకూర్ అనుకూల చంద్ర మహరాజ్ సేవలు ఎంతో గొప్పవన్నారు. సామాజిక కార్యక్రమాలలో సత్సంగ్ విహార్ చేస్తున్న కృ షి ఎంతో గొప్పదన్నారు. భారత్ ఒక ఆధ్యాత్మిక భావాలు కలిగిన దేశం అని యోగా, ధ్యానం వసుదైక కుటుంబం లాంటి విషయాలను ప్రపంచానికి నేర్పించన ఘనత భారత్ దే నన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అండమాన్ నికోబార్ దీవుల ఎంపీ బిష్ణు పద రాయ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఠాకూర్ అనుకూల్ చంద్ర మహరాజ్ మార్గంలో నడుచుకున్ననాడు దేశం అన్ని రంగాలలో ప్రపంచానికి మార్గదర్శనం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్ డీ ఎల్ శాస్త్రవేత్త డాక్టర్ జీవీ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా 2,500ల సత్సంగ్ విహార్ లు, 15 కోట్ల మంది సభ్యులను సత్సంగ్ విహార్ లు మంచి మార్గంలో నడిపిస్తున్నాయన్నారు. కోల్పోయిన భారతదేశ కీర్తి ప్రతిష్టతలను, సకల సంపదలను తిరిగి రాబాట్టుకోవాలంటే ప్రతి ఒక్కరు ఠాకూర్ అనుకూల చంద్ర మహారాజ్ మార్గంలో నడుచుకోవాలన్నారు. ప్రజలు ఏ రంగంలో పనిచేసు బిన్నప్పటికీ నిజాయితీగా ఉండాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అడిషనల్ డీసీపీ సుహాస్ చతుర్వేది. హైదరాబాద్ సత్సంగ్ విహార్ ఇంచార్జి కార్యదర్శి అశోక్ గిద్వానీ, బారీ, అవుల ఉచ్చిరప్ప యాదవ్. చంద్రమౌళి లు పాల్గొన్నారు. భజనలు, కీర్తనలతో హైదరాబాద్ సత్సంగ్ విహార్ మార్మోగింది.



ధ్యాన మందిరంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




గవర్నర్‌కు జ్ఞాపిక అందచేస్తున్న అశోక్ గిద్వాని

# కేసీఆర్‌కు మహేశ్ కుమార్ గౌడ్ కీలక లేఖ

మొదటి పేజీ తరువాయి...

అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆ లేఖలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై స్పష్టత ఇచ్చే దిశలో తాను ఈ లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతోనే తెలంగాణ వెనకబాటుకు గురైందని ఆరోపించారు. సెంటిమెంట్ పేరుతో రెండుసార్లు ముఖ్యమంత్రి కుర్చీలోకి వచ్చిన కేసీఆర్, గడీల పాలన చేసి ప్రజలకు కన్నీరు మిగిల్చారని విమర్శించారు. నిరంతరం ఫాంహౌస్‌లోనే : రాష్ట్రానికి గుండెకాయలాంటి సచివాలయానికి రాకుండా ఫాంహౌస్‌కే పరిమితమై పాలన సాగించారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. మొదటి ముఖ్యమంత్రిగా దళితుడిని చేస్తానని చెప్పి, తిమ్మిని బమ్మిని చేసి కేసీఆర్ సీఎం కుర్చీలో కూర్చున్నారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఉద్యమించి, మాయమాటలతో పీఠమెక్కిన కేసీఆర్ అన్యాయంతో పాలన సాగించారని విమర్శించారు. ఉద్యమంలో కవులు, కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు ఇలా సబ్బండ వర్గాలు ప్రాణాలకు తెగించి పోరాడితే చివరకు కేసీఆర్ రాష్ట్రాన్ని తమ కుటుంబ సభ్యుల కబంధ హస్తాల్లో బంధించి భ్రష్టు పట్టించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పెత్తందారి సర్కార్ వల్ల విసిగిపోయిన ప్రజలు ఆ పాలనకు చరమగీతం పాడారని విమర్శించారు. అయినా కల్వకుంట్ల కుటుంబ సభ్యుల్లో కానీ, ఆ పార్టీ నేతల్లో కానీ ఎలాంటి మార్పు రాలేదని ఆరోపించారు.

బీఆర్ఎస్ అసత్యాల ప్రచారం : తెలంగాణ ఏర్పాటుకు సబ్బండ వర్గాలు పోరాడగా, సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చినట్లు విశ్వసించి ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని వివరించారు. ప్రజలు తమకు అధికారం కట్టబెడితే ఓర్వలేక బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, ఆ పార్టీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే పంథాలో సాగితే మీకు తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. మూసీ పునరుజ్జీవనం కోసం అవినీతి జరిగిందని కేటీఆర్ గగ్గోలు పెడుతున్నారని ఆరోపించిన మహేశ్‌కుమార్ గౌడ్, ఆ ప్రాజెక్టు డీపీఆర్ కోసం కేవలం రూ.150 కోట్లు ఖర్చు చేశామని, అంతకు మించి రూపాయి కూడా అదనంగా వ్యయం చేయలేదన్న వాస్తవాన్ని కేసీఆర్ గ్రహించాలన్నారు.

అందె శ్రీపై కక్ష : జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీత రచయిత అందె శ్రీపై మీరు కక్ష గట్టి అవమానించారని, పదేళ్లు అధికారిక గీతం లేకుండా వ్యవహరించినట్లు ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీతాన్ని అధికారికంగా ప్రకటించడంతో పాటు ఆ రచయితను గౌరవించుకోవడం తాము గర్వంగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు పేల్చడం మానుకునేలా కేసీఆర్ చూస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్దీకరించాలి



ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

### బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

### పే స్కేల్ అమలు చేసి...ఉద్యోగ భద్రత కల్పించాలి

హైదరాబాద్, డిసెంబర్ 15(ప్రభాత ఉదయం)ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్దీకరించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలోని అన్ని విభాగాలలో దాదాపు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఏండ్ల తరబడిగా వారు చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు .తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండనివ్వమని, అందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం... ఏనాడు వీరి సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నారని, అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఈ సమగ్ర శిక్ష కార్యక్రమం ప్రారంభమైందని, ఇపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పే స్కేల్ ఇస్తున్నారని, తెలంగాణలో కూడా అమలు చేసి వారిని ఆదుకోవాలన్నారు.తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్థంగా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల మాదరిగానే విధులు నిర్వహిస్తున్నా కూడా వారికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు.ప్రతి ఉద్యోగికి 10 లక్షల రూపాయల జీవిత బీమాతో పాటు ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వీరికి వెయిటేజ్ కల్పించాలన్నారు.ప్రభుత్వం పాఠశాల విద్య అభివృద్ధికి అదిక ప్రాధాన్యం ఇస్తుందని, సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెంటనే చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి సలహాదారుడు పి.బడేసాబ్, గాలిగల్ల సాయిబాబా, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇంద్రకంటి సరిత గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నవనీత గౌడ్, కోశాధికారి శ్రీవాణి, రమ్య, ఫరీన్, గిరిజా భవాని, మధురవాణి, మోహన్, సరస్వతి, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



సంఘటన స్థలంలో బాధితులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

## జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఒక నిండు ప్రాణం బలైంది

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ ఇందిర గాంధీ పురం లో నాలలో పడి చనిపోయిన సంఘటన స్థలానికి స్థానిక కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... జిహెచ్ ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో కూల్చివేసిన నాలాగోడను కట్టకుండా వదిలేయడంతో ఆడుకుంటూ నాలాలో ఎనిమిది సంవత్సరాల మోజామిల్ (8) అనే కొట్టుకపోయి మృత దేహం హుస్సేన్ సాగర్‌లో లభ్యమైందని కనీసం అధికారులు స్పందించకుండా పలుమార్లు ఫోన్ కాల్ చేసిన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించకపోవడం వల్ల ఇంత నిర్లక్ష్యంగా అధికారులు పనిచేయడం వల్లనే బాలుడు మృతి చెందాడని అన్నారు. బాధిత కుటుంబానికి జిహెచ్ఎంసి అధికారులు అండగా నిలిచి నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పండల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.




నిజాంపేట్ లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన కొడాలి రవికుమార్

కూకట్‌పల్లి, డిసెంబర్ 15 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్ లో కొడాలి రవికుమార్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం సాయి గణేష్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం రాధాకృష్ణ అల్లు, మేక శ్రీధర్, దగ్గుపాటి వెంకటేశ్వరరావు, కడియాల శివ, ఎస్ వి రావు, గుర్రం రాము, యాడ్డురి బ్రమ్మం, చిన్ని, రమేష్, అప్పారావు, శ్రీనివాస్ యద్దవ్, సుబ్బారావు, సరస్వతీ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కిస్మత్‌పూర్ రాక్ చర్చ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి







బుద్వేల్,డిసెంబరు15(ప్రభాత ఉదయం) : కిస్మత్ పూర్ రాక్ చర్చ్ లో మన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపకురాలు బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి ఆధ్వర్యంలో శనివారం రాత్రి సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏలూరుకు చెందిన రెవరెండ్ ఎం జ్యోతి రాజు బైబిల్ సందేశాలను అందజేశారు. ఏసుక్రీస్తు ఈ లోకానికి పాపులను, దొంగలను, తాగుబోతులను, అబద్ధి కులను, వ్యభిచారులను మార్చడానికి వచ్చాడని తెలిపారు. 1 యోహాను 3 : 8లో వ్రాయబడి ఉన్నట్లు 'అపవాది యొక్క క్రియలను లయ పరుచుటకు దేవుని కుమారుడు ప్రత్యక్షమా యెను'. గురించి వివరించారు. నేడు కూడా అనేకమంది అపవాది క్రియలకు బానిసలు అవుతున్నారన్నారు. పాపము జోలికి వెళ్లకుండా యేసయ్య చెంతకు వస్తే దేవుడు మేలు చేసి ఆశీర్వాదాలను ఇస్తాడని తెలిపారు.

**బహుమతుల ప్రధానం :**

కిస్మత్ పూర్ రాక్ చర్చిలో పాటలు రాయడం, బైబిల్ క్విజ్, పాటలు పాడడం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . క్యారెల్స్ లో నాట్యమాడి యేసయ్యను మహిమ పరచారు. ఈ కార్యక్రమంలో మాసబ్ ట్యాంక్ రాక్ చర్చ్ సీనియర్ పాస్టర్ రెవరెండ్ పి దీవెన్ కుమార్, సిస్టర్ విజయ దీవెన్, బిషప్ కె తిమోతి, రెవరెండ్ పీఎస్ డేవిడ్, రెవరెండ్ సంజీవ, రెవరెండ్ కె. సురేష్, రెవరెండ్ కర్మేల్, రెవరెండ్ జ్యోతి సంపత్, రెవరెండ్ ఎం యేసు పాల్, రెవరెండ్ సమర్పన్, రెవరెండ్ కె సుందర్ పాల్, రెవరెండ్ డేవిడ్, రెవరెండ్ స్వామీ, రెవరెండ్ రెవరెండ్ జ్యోతి బాబు, రెవరెండ్ వి.సువర్ణ రాజు, రెవరెండ్ కిషణ్, రెవరెండ్ ఆనంద్, రెవరెండ్ జయాకర్ లతో పాటు పాస్టర్లు, వివిధ బ్రాంచ్ చర్చీ ల విశ్వాసులు పాల్గొన్నారు.







సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు, విశ్వాసులు



ఎస్ బీ ఐ తెలంగాణ రాష్ట్ర ఖో ఖో జట్టు

## ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ ఖోఖో జట్ల ప్రాక్టీస్‌తో బుద్వేల్‌లో సందడి


బుద్వేల్, డిసెంబరు15(ప్రభాత ఉదయం): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ ఖో ఖో మహిళలు, పురుషుల జట్టు ఆదివారం బుద్వేల్ ఆదర్శ విద్యాలయం హై స్కూల్ మైదానంలో ఖో ఖో పోటీలలో తలపడ్డారు. ఎస్బీఐ మొదటి సారిగా డిసెంబరు 17 నుంచి 20 వరకు కోల్ కతా లో ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ ఖో ఖో టోర్నమెంటు నిర్వహిస్తుంది. దీనికి సంబందించి ఆదివారం తెలంగాణ రాష్ట్ర జట్లు (హైదరాబాద్ సర్కిల్) ఆదర్శ విద్యాలయ గ్రౌం ఢ్ లో ప్రాక్టీస్ మ్యాచ్ లో తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీనివాస్ నాయ డు, ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ జి.సునంద విజయ్ కుమార్. హైదరాబాద్ సర్కిల్ ఖో ఖో కోచ్ ఎం.ప్రభాకర్ లు పాల్గొన్నారు. ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ తరపున తెలంగాణ కు ప్రాతినిధ్యం వహిస్తున్న పురుషుల ఖోఖో జట్టుకు రతన్ రాథోడ్ కెప్టెన్ గా, మహిళల జట్టుకు శైలజ కెప్టెన్ గా వ్యవహరిస్తుంది.



సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు

## హైదర్ గూడలో సర్దార్ వల్లబాయి పటేల్ 74వ వర్ధంతి

బుద్వేల్, డిసెంబరు15(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ సర్దార్ వల్లబాయి %శీ% పటేల్ చౌరస్తాలో ఆదివారం సర్దార్ వల్లబాయి పటేల్ 74వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సం దర్భంగా బీజేపీ నాయకులు సర్దార్ వల్లబాయి పటేల్ సేవలను కొనియాడారు. నిజాం నవాబుల ఆధీనంలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయడానికి ధైర్యంగా పోరాడిన మహనీయుడు సర్దార్ వల్లబాయి పటేల్ అని గుర్తు చేసుకున్నారు. భారత దేశ తొలి హెూంశాఖమంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయి పటేల్ దేశం కోసం వీరోచితంగా పోరాడిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్, బీజేపీ నాయకులు నారగూడెం మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, షాబాద్ విజకుమార్, సులిగె వెంకటేశ్, నల్లింగ్ రమేశ్, రాచూరి రాజశేఖర్, ఎన్. జగన్, సుదాకర్ రెడ్డి , గౌరిగె రాజు పహిల్వాన్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పర్‌పల్లిలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత సామ ఇంద్రపాల్ రెడ్డి



శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ టీడీపీ ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## ఉప్పర్‌పల్లిలో పులిమామిడి సందీప్ గౌడ్ గురు స్వామీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామీ మహా పడిపూజలు

బుద్వేల్, డిసెంబరు15(ప్రభాత ఉదయం): ఉప్పర్పల్లిలో ఆదివారం జరిగిన శ్రీ అయ్యప్ప స్వామీ మహా పడి పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. పులిమామిడి సందీప్ గౌడ్ గురు స్వామీ 18వ పడి సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో తెలంగాణ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూ పాల్ రెడ్డి, మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ ఇంద్రపాల్ డ్డి లు పాల్గొన్నారు. పులిమామిడి కృష్ణాగౌడ్ గురుస్వామీ, గురుజాల కృష్ణగౌడ్ గురు స్వాముల అద్వర్యంలో పూజలు నిర్వహించారు.

## కార్ల మెకానిక్ షెడ్డులో మంటలు



బుద్వేల్, డిసెంబరు15(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ లోని ఓ కార్ల మెకానిక్ షెడ్డులో ఆదివారం మద్యాహ్నం అనుమానస్పద స్థితిలో మంటలు చెలరేగాయి. నెక్ట్ జేన్ కార్ సర్వీసింగ్ సెంటర్ ఆదివారం కావడంతో మూసి ఉంది. ఆ సర్వీసింగ్ సెంటర్లో ఒక్కసారి మంటలు ఎగిసిపడటంతో గమనించిన స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఒక కారు పూర్తిగా దహనం అయిపోయింది. మరికొన్ని కార్లకు మంటలు అం టుకోగా స్థానికులు ఆర్పివేశారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని సన్మానిస్తున్న స్వాములు

## పాదయాత్రగా శబరిమలకు వెళ్లి వచ్చిన స్వాములకు సన్మానం

బుద్వేల్, డిసెంబరు15 (ప్రభాత ఉదయం) : మైలార్దేవుపల్లి నుంచి నవంబరు 6వ తేదీన పాదయాత్రగా శబరిమల కు బయలుదేరి 45రోజుల పాటు పాదయాత్ర చేసి శబరి మల కు వెళ్లి వచ్చిన అయ్యప్ప స్వాములను ఆదివారం మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. సన్మాణం అందుకున్న వారిలో నర్సిరెడ్డి, రమేశరెడ్డి, కొండల్ ముదిరాజ్, సురేందర్, కిషోర్, స్వామీ, వేణుగోపాల్, నాగరాజు లు ఉన్నారు.



స్వాములకు సన్మాణం చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



బైబిల్ సందేశాలను వివరిస్తున్న ఏలూరు మాన్నా చర్చ్ కు చెందిన రెవరెండ్ ఎం జ్యోతి రాజు

## బైబిల్ సందేశాలను వివరిస్తున్న డాక్టర్ ఆశీష్ చౌహాన్

**రాజేంద్రనగర్ మన్నా చర్చిలో యూత్ సండే ఆరాధన**
**బైబిల్ సందేశాలను అందచేసిన డాక్టర్ ఆశీష్ చౌదరి**

బుద్వేల్,డిసెంబరు15(ప్రభాత ఉదయం) : ప్రతిరోజు విశ్వాసుల ఇంట్లో కుటుంబ ప్రార్థనలు చేసుకోవాలని అలా చేయడం వల్ల అన్ని విధాల మేలు జరుగుతుందని డాక్టర్ ఆశీష్ చౌహన్ అన్నారు. రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పల్ చర్చిలో ఆదివారం జరిగిన యూత్ సండే ఆరాధనలో ఆయన బైబిల్ సందేశాలను అందజేశారు. చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి ల ఆద్వర్యంలో ఈ ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఆశీష్ చౌహాన్ మాట్లాడుతు, మానసిక ఒత్తిడి, నిద్రలేమి వలన అనేక రకాల వ్యాధులు వస్తాయని అవి లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు బైబిల్ చదవడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనప్పటికీ వాటిని సంతోషంగా స్వీకరించాలని తెలిపారు. ప్రతి సమస్యకు దేవుడు పరిష్కారం చూపుతాడని, మానవుల జీవితంలో ఏది ఎప్పుడు ఇవ్వాలో అప్పుడే దేవుడు ఇస్తాడని, అంతవరకు ఓపికగా ఎదురు చూడాలన్నారు. ఇతరులను పోల్చుకుని జీవించరాదన్నారు. శత్రువులను సైతం ప్రేమించాలని గుర్తు చేశారు. యూత్ మీటింగ్ కు సిస్టర్ శాంతి అధ్యక్షత వహించారు. కీర్తనలు సిస్టర్ ఎ.స్నేహ చదివి వినిపించారు, ఆరాధన ను బ్రదర్ ఆకాశ్ నడిపించారు. అనంతరం డాక్టర్ ఆశీశ్ చౌహాన్ ఆద్వర్యంలో చర్చ్ సభ్యులకు మధుమేహ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్రదర్ గ్లాడీ ప్రేమ్ సన్ తదితరులు పాల్గొన్నారు.

# డిటేలింగ్ డెవిల్స్ షో రూం ప్రారంభం






బుద్వేల్, డిసెంబరు15(ప్రభాత ఉదయం): రాజేంద్ర నగర్ సర్కిల్ డైరీ ఫామ్ వద్ద పిల్లర్ నెంబర్ 210 వద్ద డిటలింగ్ – డెవిల్స్ ఎక్స్ క్లూజివ్ 2 వ బ్రాంచ్ ను ఏర్పాటు చేశారు. ఈ బ్రాంచ్ ను నక్మల్ గేహలాత్, బలరాం భాటి, బంకట్ లాల్ బాటి, సౌరబ్ షాజా, సికందర్ ధరాడియా ప్రారంభించారు. ప్రముఖ బ్రాండ్ కు చెందిన నూతన కార్లు, పురాతన కార్లు ల సర్వీసింగ్ డేన్టింగ్, మక్వీల్ రిప్లేస్ తో పాటు కారుకు సంబంధించిన సర్వీసులో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కస్టమర్ కార్ సర్వీసింగ్ అయ్యేంతవరకు వేచి ఉండడానికి కేఫ్ ఫ్యూయల్ అనే పేరుతో రిఫ్రెష్మెంట్ లు కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దిలీప్ బాటి, స్టోర్ ఫౌండర్ రోషన్ లాల్ భాటి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య విలాస్ రాముల వారి దేవాలయంలో సత్యనారాయణ వ్రతం



చైతన్య విలాస్ కాలనీ శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామీ వ్రతంలో పాల్గొన్న మేకల దామోదర్ రెడ్డి-వనితా రెడ్డి దంపతులు



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం

రాజేంద్రనగర్, డిసెంబరు15(ప్రభాత ఉదయం): మార్గశిర శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ ఉ ప్పర్ పల్లి చైతన్య విలాస్ కాలనీలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామీ దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామీ వ్రతం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మేకల దామోదర్ రెడ్డి – వనితా రెడ్డి దంపతులు సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఆలయ పుజారి ముడుంబా శ్రీనివాసాచార్యుల నేతృత్వం లో భక్తీ శ్రద్ధలతో నిర్వహించిన వ్రతానికి కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సత్యనారాయణ వ్రతం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**ఈ నెల 16న ధనుర్మాస వ్రతం**

ఈ నెల 16న శ్రీ సీతారామ చంద్ర స్వామీ దేవాలయంలో ధనుర్మాస వ్రతం ప్రారంభమౌతుం దన్నారు. ఉదయం 6:44 నిమిషాలకు ఈ పూజా కార్యక్రమాలు ప్రారంభించబ డుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

**2025 జనవరి లో విశేష పూజా కార్యక్రమాలు**

2025 జనవరి 5వ తేదీన ఉదయం 9గంటలకు స్వామీ వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉ దయం 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనాలు ఉంటాయన్నారు. 11వ తేదీన కూడార్తై వ్రత ఫలిత ప్రసాద (108 గంగాళాలలతో పరమాన్నం అరగింపు ) కార్యక్రమం ఉంటుందన్నారు. 13వ తేదీ భోగి సం దర్భంగా ఉదయం 9గంటలకు స్వామి వారి తీరు కళ్యాణమహెూత్సవం ఉంటుందన్నారు. 16వ తేదీన ప్రవచనాలు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. పూర్తి వివరాలకు దేవాలయ కమిటీని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు జి.మహేశ్, డి.రాజేశ్ కుమార్, డాక్టర్ వాసుదేవ్, ఆదర్శ్ శుక్లా, పద్మశ్రీ లు హాజరైనారు.




బైబిల్ సందేశాలను వివరిస్తున్న పాస్టర్ బెంజమిన్ శాస్త్రి..




కేక్ కట్ చేస్తున్న పాస్టర్ హెబ్సీ భాస్కర్..



క్రీస్తు పుట్టుక నాటిక ను ప్రదర్శించిన సంఘ సభ్యులు

# నశించిన దానిని వెదకి రక్షించడానికే యేసయ్య ఈ లోకానికి వచ్చాడు : పాస్టర్ బెంజమిన్ శాస్త్రి

**బండ్లగూడ జాగీర్ బేతెల్ ప్రేయర్ హాల్‌లో ఘనంగా క్రిస్మస్ క్యారెల్ సర్వీస్**

బుద్వేల్,డిసెంబరు15(ప్రభాత ఉదయం) : నశించిన దానిని వెతికి రక్షించుటకే ప్రభువైన ఏసుక్రీస్తు భూలోకానికి వచ్చాడని హైదరాబాద్ హెూలీ స్పిరిట్ మినిస్ట్రీ కి చెందిన పాస్టర్ బెంజమిన్ శాస్త్రి తెలిపారు. బండ్లగూడ జాగీర్ లో గల బేతేల్ ప్రేయర్ హాల్ లో ఆదివారం రాత్రి క్రిస్మస్ క్యారేల్ సర్వీస్ ఘనంగా నిర్వహించారు. చర్చ్ పాస్టర్ హెఫ్సిబా భాస్కర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ ప్రత్యేక ప్రార్థనలలో పాస్టర్ బెంజిమెన్ శాస్త్రి బైబిల్ సందేశాలను అందజేశారు . చర్చ్ కు చెందిన యువతీ యువకులు క్రీస్తు పుట్టుక నాటిక ను ప్రదర్శించారు. చర్చ్ నిర్వాహకురాలు పాస్టర్ హెబ్సీభా భాస్కర్ సంఘ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుప్రభు ప్రేమను ప్రపంచానికి చాటే వారిగా మనమందరం ఉండాలన్నారు. క్రిస్మస్ పర్వదినాలలో ప్రజలందరికి మేలు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించిన కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు : కలెక్టర్ సంతోష్

### ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(ప్రభాత ఉదయం)జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కంటి ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ లో కంటి ఆపరేషన్ థియేటర్ ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆధునిక కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సౌకర్యం లభించడం వల్ల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా, సమయం, ఖర్చు ఆదా అవుతుందని, కంటి సమస్యలకు సంబంధించిన సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవచని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే అత్యుత్తమ వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ వినోద్ కుమార్, ఏఈ రహీముద్దీన్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దారులు మల్దకల్ తిమ్మప్ప జాతర వైపే..

**జన జాతరను తలపిస్తున్న మల్దకల్ తిమ్మప్ప జాతర**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**గద్వాల అయిజ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్**

**ట్రాఫిక్ జామ్ ను నియంత్రిస్తున్న పోలీసులు.. అర్ధరాత్రి రథోత్సవం**

గద్వాల ప్రతినిధి, డిసెంబర్ 15(ప్రభాత ఉదయం)బండెన్క బండి.. బస్సెన్క బస్సు.. కారెన్క కారు..అన్నీ మల్దకల్ జాతర బాట వద్తున్నయ్. మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలాక్షేత్రం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘటమైన రోథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా, దాసంగాలు పెట్టి తమ మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. దీంతో మల్దకల్ పరిసర ప్రాంతాలన్నీ కళకళలాడుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంలో తీవ్ర రద్దీ ఏర్పడింది. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఆలయ ప్రాంగణం, ఎక్కడ చూసినా భక్తజనమే దర్శనమిచ్చారు. ఆదివారం రాత్రి నుంచి నిర్వహించే రథోత్సవానికి తిలకించడానికి సుమారు లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశముండడంతో ప్రభుత్వాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మల్దకల్ జాతర కు వచ్చు భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### అన్ని వాహనాలు మల్దకల్ జాతర వైపే.. కిక్కిరిసిన రహదారులు

మల్దకల్ మండల కేం ద్రంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి రథోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచే మల్దకల్ మండలం వైపు వాహనాల రాక మొదలైంది. గద్వాల జిల్లాలో వివిధ గ్రామాల నుంచి ,రాయచూరు, కర్నూలు వైపు నుంచే గాక వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వివిధ వాహనాలలో రథోత్సవాన్ని తిలకించడానికి తరలివస్తుండటంతో...మల్దకల్ చుట్టు పక్క పరిసరాలన్నీ భక్తుల విడిదితో నిండిపోయాయి. దీంతో గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరం వరకు భక్తులు విడిది చేశారు. స్థానిక పోలీసులు గ్రామం బయటనే ఉ ండి వాహనాలు రథోత్సవ ప్రాం గణంలోకి వెళ్లకుండా కట్టుదిట్టం చేసి ట్రాఫిక్‌ను ని యంత్రిస్తున్నారు. రథోత్సవ కార్యక్రమానికి సుమారు లక్షమంది దాకా భక్తులు హాజరుకావచ్చుననే అంచనాతో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



బీరెల్లి చౌరస్తానం బసవన్న చౌరస్తాగా నామకరణం చేస్తూ ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## శ్రీ బసవన్న చౌరస్తా ను ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(ప్రభాత ఉదయం)గద్వాల మున్సిపాలిటి పరిధిలోని రెండోవార్డు కౌన్సిలర్ లక్ష్మీ నర్సమ్మ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించి శ్రీ బసవన్న చౌరస్తాను ఆదివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో బీరెల్లి చౌరస్తా పిలువబడే ఈ ప్రాంతాన్ని నేటి నుండి శ్రీ బసవన్న చౌరస్తాగా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు.దేశ రక్షణలో సైనికులు ఏ విధంగా పనిచేస్తారో మనం జీవనం కొనసాగించడానికి రైతులు కూడా ఆహారాన్ని పండిస్తారని అందుకోసం జై కిసాన్ రైతును గుర్తుచేసే విధంగా రెండు ఎద్దులు రైతు నాగళ్ళతో కలిగి ఉన్న ప్రతిబింబాన్ని ఏర్పాటు చేసుకుంటే స్ఫూర్తి దాయకంగా ఉంది భవిష్యత్తులో రైతు గురించి భవిష్యత్తు తరాలకు అర్థమయ్యే విధంగా ఉంటుందని, ఈ చౌరస్తాలో బసవన్న చౌరస్తా అని నామకరణం చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం వార్డు లో జరిగిన అభివృద్ధి సంబంధించిన ఫోటో గ్యాలరీ ని ప్రారంభించి, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు,నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### జిల్లా కోర్టు సముదాయ నిర్మాణం కొరకు

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన న్యాయవాదులు



కోర్టు భవన నిర్మాణం కోసం కలెక్టర్ సంతోష్ ను కలిసిన జిల్లా న్యాయవాదులు




కోర్టు అనుబోయిన ప్రాంతంలో భవనం నిర్మించాలని కలెక్టర్ సంతోష్ కు వినతి పత్రం అందజేస్తున్న న్యాయవాదులు



అనంతపురం వద్ద ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి స్థలం పరిశీలిస్తున్న బార్ అసోసియేషన్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయా నిర్మాణం పూడూరు శివారులో చేప్పట్టాలనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ గత కొన్ని రోజులుగా గద్వాల కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల కోర్టు న్యాయవాదులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేతో బేటీ అయ్యారు. అనంతరం గద్వాల ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. గద్వాల కోర్టు భవన సముదాయ నిర్మాణం కొరకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి న్యాయవాదులు అనంతపురం శివారులో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి, సభ్యులు, న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు వ్యాపారవేత్త మేరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వప్నిక దంపతుల కుమారుడు వెంకట్ ప్రణయ్ రెడ్డి పెళ్లి

హైదరాబాద్, డిసెంబర్ 15(ప్రభాత ఉ దయం) నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు వ్యాపారవేత్త మేరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వప్నిక దంపతుల కుమారుడు వెంకట్ ప్రణయ్ రెడ్డి పెళ్లి కుమారుడు వేడుక హైదరాబాదులోని లెజెండ్ చైమ్స్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు అతిథులు హాజరై పెళ్లి కుమారుడు అగు వెంకట్ ప్రణయ్ రెడ్డిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో యూఎస్ తెలుగు అసోసియేషన్ ప్రతినిధి శేరి విజయానంద రెడ్డి, శేరి రాకేశ్ రెడ్డి,సృజయ్ రెడ్డి, ఏపీ మంత్రి సంధ్యారాణి భర్త గుమ్మడి జయ కుమార్, బీసీసీఐ మాజీ వైస్ చైర్మన్ రంగారెడ్డి కుమారుడు ఎన్నారై సిద్ధార్థ రెడ్డి, శేరి రజినీకాంత్ రెడ్డి, మాజీ కోఆపరేటివ్ సభ్యులు మూలమల్ల చంద్రగిరి వర్ధన్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, అనిరూధ్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తులతో మారుమోగిన

## మల్దకంటి తిమ్మప్ప ఆదిశిలా క్షేత్రం





ఇష్ట దైవం మల్దకంటి తిమ్మప్ప స్వామికి దాసంగం సమర్పిస్తున్న భక్తులు.. ఆలయం వద్ద స్వామివారి దర్శనం కోసం క్యూలో భక్తులు


### స్వామివారి మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు

గద్వాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్15(ప్రభాత ఉదయం) నడిగడ్డ ప్రాంతంలో పేరుగాంచిన శ్రీ స్వయంభు శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో అత్యంత వైభవంగా జరుగుతాయి. ఇక్కడ ఈ ప్రాంతంలో తమ మొక్కుబడులు చెల్లించుకునేందుకు పక్క రాష్ట్రమైన కర్ణాటక,తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,తమిళనాడు తదితర ప్రాంతాలనుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం రాత్రి స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు దాసంగాలు నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు లక్షలాది మంది తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. లక్షలాది మంది భక్తులతో ఆదిశిలా క్షేత్రంలో నిండిపోయింది. ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడింది. పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్వీఎస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభిలాష్ యాడ్స్ 75 మందిని సేవకులను ఏర్పాటుచేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లో ద్వారా వారి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఆలయ ఈవో సత్య సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. గత యేడాది కంటే ఈ సంవత్సరం లక్షలాదిమంది భక్తులు తరలిరావడంతో మల్దకల్ జాతర జన సంద్రంగా మారింది.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



నిమిషం నిబంధనతో వెనుదిరిగి వస్తున్న అభ్యర్థి

### పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(ప్రభాత ఉదయం) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలలో మొత్తం 8,722 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. ఇందుకుగాను ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 8,722 మంది అభ్యర్థులకు గాను, ఉదయం సెషన్ లో 49.48 శాతం మధ్యాహ్నం సెక్షన్ లో 49.04 శాతం అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 కి పరీక్ష కేంద్రాలకు రావాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని ముందే వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో పలు సెంటర్ల వద్ద ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అధికారులు లోపలికి అనుమతించలేదు. దీంతో గేట్ల ముందు అభ్యర్థులు పడిగాపులు కాస్తూ నిలబడ్డారు. ఎంత ప్రాధేయపడినా లోపలికి అనుమతించకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల సందర్భంగా ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాల, నవోదయ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ బి. యం.సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



## నేడు ప్రజావాణి రద్దు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(ప్రభాత ఉ దయం)తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ - 2 పరీక్షల నేపథ్యంలో ఈనెల 16న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ - 2, పరీక్షల విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఈ సోమవారం నిర్వహించి ప్రజావాణికి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకల్లో స్వాములు

## ఘనంగా దత్త జయంతి

గద్వాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 15(ప్రభాత ఉ దయం): శ్రీదత్తాత్రేయ జయంతి సందర్భంగా ఆదివారం కేటీ దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో దత్తాత్రేయ స్వా మివారికి సుప్రభాతం, కాకడహారతి, పాదపూజ, బిల్వార్చన, అష్టోత్తర నియమావళి, పంచామృత అభిషేకం, యజం, భజన సంకీర్తనల మధ్య డోలారోహణం నిర్వహించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.